TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 285 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.11.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలి: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలంగాణను నెంబరు వన్ చేయడమే తమ లక్ష్యమని.. తెలంగాణ అభివృద్ధికి మోడీ సహకారం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.పీఎం మోడీ హైదరాబాద్ ఆదివారం హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంవోత్సవాలు చేశారు ప్రధాని మోడీ.ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రధాని మోడీపై తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. 2034నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయడమే తన లక్ష్యమని అన్నారు. తెలంగాణ విజ్ఞప్తులను మోడీ వెంటనే పరిష్కరించాలని కోరారు.

## తిరుచ్చి ఈస్ట్ స్థానానికి సీఎం విజయ్ రాజీనామా



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అధినేత విజయ్ రెండు స్థానాల నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే.తాజాగా తిరుచ్చి ఈస్ట్ నియోజక వర్గానికి తమిళనాడు సీఎం విజయ్ రాజీనామా చేశారు. పెరంబూర్ సీటును నిలుపుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆదివారం తిరుచిరాపల్లి తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి రాజీనామా చేయడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో శాంతిభద్రతలు క్ష?ణిటంచాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ విమర్శిం చారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసం మళ్లించడం వల్లే, ప్రజల భద్రత గాలిలో కలిసిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినరు రంజన్ రారు భార్య అత్యంత దారుణంగా హత్యకు గురి కావడం, అంతకు ముందు కరీంనగర్‌లో పట్టపగలు నగల దుకాణం దోపిడీ, సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందన్నారు. సామాన్య పౌరుల్లో ఇలాంటి సంఘటనలు ఆందోళనకు గురి చేస్తున్నాయని అన్నారు. తాజాగా కేంద్రమంత్రి బండి సంజరు కుమారునిపై ఫోక్సో కేసు నమోదు కావడం ఇందుకు నిదర్శనమన్నారు. వెంటనే దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం... బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోంది' వారు ఆరోపించారు. శనివారం జడ్చర్ల వెళుతున్న తమపై నిఘా పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. శాంతి భద్రతలను విస్మరిస్తే రాష్ట్రం వెనక్కి పోతుందనే విషయం గమనించాలని సూచించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పరిస్థితులను చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ సురభి వాణి దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ మ్యాచ్‌పై సీఎం ప్రమాణస్వీకారం ఎఫెక్ట్..





హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఐపీఎల్ మ్యాచ్‌పై టీవీకే అధినేత విజయ్ సీఎం ప్రమాణస్వీకారం ఎఫెక్ట్ పడింది. ఇవాళ మధ్యాహ్నం తమిళనాడు చెన్నైలోని చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, లక్నో వారియర్స్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. స్టేడియంలో సీట్లు ఖాళీగా దర్శమిచ్చాయి. చెన్నై వేదికగా సీఎస్కే మ్యాచ్ అంటే చెపాక్ మైదానం నిండు కుండను తలపించేంది. అభిమానుల కేరింతలతో స్టేడియంతో సందడిగా ఉండేది. ఎల్లో టీషర్ట్‌లతో మైదామంతా పసుపుమయంగా మారేంది. తమ అభిమాన ఆటగాళ్ల పేర్లను పిలుస్తూ టీంకే ఉత్సహాన్ని ఇచ్చేవారు. కానీ తాజాగా ఆ పరిస్థితులు కన్పించడం లేదు. అనేక మంది క్రికెట్ అభిమానులు టీవీకే అధినేత విజయ్ సీఎం ప్రమాణస్వీకారం తరలివెళ్లారు. దీంతో మైదానంలో సీట్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా విజయ్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. విజయ్‌తో గవర్నర్ ఆర్లేకర్ ప్రమాణం చేయించారు. విజయ్‌తో పాటు తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో ఎన్. ఆనంద్,

ఆదవ అర్జున, కె.ఎ. సెంగోటియన్, ఎస్ కీర్తన, కె.జి. అరుణ్ రాజ్, పి. వెంకటరమణన్, సి.ఆర్. నిర్మల్ కుమార్, రాజ్‌మోహన్, టి.కె. ప్రభు ఉన్నారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు.

## పంటల మార్పిడిని ప్రోత్సహించాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో పంటల మార్పిడిని ప్రోత్సహించాలని రాష్ట్ర రైతు కమిషన్ కోరింది. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పంటల మార్పిడి ప్రాధాన్యతపై రైతు కమిషన్ రూపొందించిన నివేదికను మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమంలో రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి సభ్యులు ఉన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతులు ప్రధానంగా వరి, పత్తి పంటలపై ఆధారపడుతున్న నేపథ్యంలో, ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల పంటల సాగును ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చేపట్టాల్సిన అంశాలను నివేదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి సుమారు 1.30 కోట్ల ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని చెప్పారు. వచ్చే మూడు సంవత్సరాల్లో అందులో కనీసం 13 లక్షల ఎకరాలను ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఆయిల్‌సీడ్స్ సాగుకు మళ్లించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులను ఆదేశిం చారు. పంట మార్పిడిలో మార్కెట్లో డిమాండ్ ఉండే పంటలు సూచిస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం వుందన్నారు. అటువంటి పంటలు, దేశ ప్రాంత అవసరాలు దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో 45 వేల ఎకరాలలో కొత్తగా ఆయిల్ పామ్ సాగును తీసుకురాగా.. వచ్చే సంవత్సరంలో లక్ష ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేసేలా ప్రణాళిక తయారుచేయడంతోపాటు దాన్ని సాధించాలని అన్నారు. కేంద్రం తయారుచేసిన విత్తనచట్టంలో కూడా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ చట్టంలో నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోతే, రైతులకు చెల్లించాల్సిన పరిహారం విషయంలో ఎలాంటి స్పష్టత లేదన్నారు. విత్తన నియంత్రణలో కేంద్రంతో పాటు రాష్ట్రాలకు కూడా సముచిత అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తగినంత యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే యూరియాలో తెలంగాణ రాష్ట్రానికి 90 శాతం కేటాయించి, సరఫరా చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీడ్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మీన్ బాషా, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న పీఎం మోడీ



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలంగాణ పర్యటనలో భాగంగా పీఎం మోడీ హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్, సీఎం రేవంత్‌రెడ్డి తో పాటు పార్టీశ్రేణులు స్వాగతం పలికారు. ఆ తర్వాత హెలికాప్టర్‌లో హైటెక్ సిటీకి వెళ్తారు. 3.45గంటలకు సాయి సింధు క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభిస్తారు. సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 వరకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత 6.45 గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి గుజరాత్‌లోని జామ్ నగర్‌కు తిరిగి వెళ్తారు.

అభివృద్ధి కార్యక్రమాలు

-రూ.3,175 కోట్లతో చేపట్టనున్న (గూడెబెల్లూర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు)
జాతీయ రహదారి-167కు శంకుస్థాపన చేస్తారు

-రూ.2,350 కోట్లతో 3,245 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతానికి శంకుస్థాపన చేస్తారు

## మోడీ టూర్ ముంగిట బండికి కష్టాలు

కరీంనగర్ .అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు భారతీయ జనతా పార్టీ శ్రేణులు సమాయత్తమవుతున్న తరుణంలో.. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజరుకు రాజకీయంగా ఊహించని 'సన్‌స్ట్రోక్' తగిలింది. ఆయన కుమారుడు బండి సాయి భగీరథ్‌పై హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో అత్యంత కఠినమైన పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడం రాజకీయ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. ఒకవైపు మైనర్‌పై లైంగిక దాడి ఆరోపణలు, మరోవైపు హనీట్రాప్ చేసి తమను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటూ సాయి భగీరథ్ ఇచ్చిన కౌంటర్ ఫిర్యాదుతో ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ప్రధాని పర్యటనకు ముందే చోటుచేసుకున్న ఈ పరిణామం కమలనాథులను తీవ్ర ఆత్మరక్షణలో పడేసింది. అయితే ఆ పార్టీలోని గుసగుసలు కూడా మొదలయ్యాయి. పార్టీలోని ఆయన వ్యతిరేకులకు ఒక ఆయుధంగా దొరికింది. ఈ విషయంలో బీజేపీ జాతీయ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందన్న చర్చ ఆ పార్టీలో నెలకొంది.

భగ్గుమన్న ప్రతిపక్షాలు: ప్రధాని మోడీ పర్యటనకు ఒకరోజు ముందు ఈ ఘటన వెలుగులోకి రావడం బీజేపీకి మింగుడు పడటం లేదు. ఇప్పటికే ఎమ్మెల్యే గంగుల కార్యాలయంపైనా, మరో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కారుపై దాడి విషయంలో వివాదంలో ఉన్న బండి సంజరుకు.. కుమారుడిపై ఏకంగా పోక్సో కేసు నమోదు కావడం రాజకీయంగా పెద్ద దెబ్బ (సన్‌స్ట్రోక్) అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామంపై ఆ పార్టీలోని ఆయన వ్యతిరేకులు సీరియస్‌గా తీసుకున్నట్టు తెలిసింది

# పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు: దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.





నిర్మల్ జిల్లా మే 10 అమృత్ తెలంగాణ బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు గురించి పర్యటించారు. ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణం, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. 225 కోట్ల రూపాయల వ్యయంతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్రల నియమాల ప్రకారం, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా, అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి కొరకు ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భక్తులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బాసర అమ్మవారి మాస్టర్ ప్లాన్ అమలుపై దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులతో పర్యటించారు

# నందన్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ కూన హేమలత

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 10 అమృత్ తెలంగాణ నర్సాపూర్ మండలంలోని నందన్ లో సర్పంచ్ కూన హేమలత , చేతుల మీదుగా కుంటాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిసిసి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ సట్ల గజ్జరం, కూన రవికుమార్,

కూన మహేష్, ఉప సర్పంచ్, సతీష్, జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ పటేల్, విట్టల్ రావు పటేల్, సాయినాథ్ పటేల్, జీవన్, గంగాధర్ పటేల్, దయాకర్ రెడ్డి, ఇస్రోజ్, పటేల్, మురళి, నగేష్, తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

## కార్యక్రమంలో ముఖ్య అతిధి గ పాల్గొన్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి.......



హనుమాన్ విగ్రహ ప్రతిష్టపణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన సర్పంచ్ శ్రీనివాస్,

నిర్మల్ జిల్లా బైంసా మే 10 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని పెండిపెల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, తో పాటు సర్పంచ్ శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ సాగర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, పోశెట్టి, హనుమాన్ దీక్ష స్వాములు, మహిళ సోదరి మణులు, గ్రామస్థులు ఉన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో,ఆపి,రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ట్రై సైకిల్స్ ను అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డి ఎస్పీ పురుషోత్తం రెడ్డి









జగిత్యాల అమృత్ తెలంగాణ మే 10: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, ఆపి ప్రైవేంటివ్ హెల్త్ క్లినిక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేసే కార్యక్రమం జరిగింది.ఆదివారం జిల్లా కేంద్రంలోని పావని కంటి హాస్పిటల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జగిత్యాల పూర్వ అధ్యక్షుడు, శాసన సభ్యుడు డా. సంజయ్ కుమార్, జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి పాల్గొని, దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంకా, టౌన్ సీఐ కరుణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ కార్యదర్శి మంచాల కృష్ణ, కార్య నిర్వాహక కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమం నిర్వహించగా, టౌన్ సీఐ కరుణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ కార్యదర్శి మంచాల కృష్ణ, కార్య నిర్వాహక కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు, సభ్యులు కొత్త ప్రతాప్, టీవీ సూర్యం, డా. వెంకటేశ్వర్, డా.విజయ్, డా.శేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్కమిటీ ఛైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, కౌన్సిలర్ లు సుంకేటి మమత, దుమాల రాజ్ కుమార్, కోరే గంగమల్లు, నాయకులు బాల ముకుందం, ఖజిం అలీ, బాసమహేష్, వేణు, అబ్బారి మల్లేశం గౌడ్, పులి నర్సయ్యా, వంశీ,మహేష్,రవి గౌడ్, రామకృష్ణారెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా రోటరీ క్లబ్ ఆపి, రెడ్ క్రాస్ సోసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ముందుకు వస్తూ వారి వంతు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న సందర్భంలో ఆయా సంస్థలకు అభినందనలు చెబుతున్నామన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా జగిత్యాల ప్రాంతంలో సేవయే పరమావధిగా తామందరము కలిసి చేస్తున్న కృషి ఫలితంగానే ఈరోజు ప్రజలందరి ఆదరణతో శాసనసభ్యుడి స్థాయికి తాను ఎదగగలిగానని అన్నారు.

ప్రధానంగా ఉచిత కంటి ఆపరేషన్లు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అర్హులైన వారికి దివ్యంగా ఉపకరణాలు విద్యార్థులకు కంటి పరీక్షలు రోటరీ గంగా పేరుతో మంచినీటి ట్యాంకులు ఏర్పాటు ఉచిత వైద్య శిబిరాలు లాంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలను ఎలాంటి లాభపరీక్ష లేకుండా ఒక టీం వర్క్ గా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వాలు పేద ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా, స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలకు అండగా నిలిచే పారిశ్రామిక వర్గాల వారు, వివిధ వ్యాపార సంస్థల వారు సిఎస్ఆర్ నిధులతో చేపట్టే నిధులు అర్హులైన వారికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రోటరీ ఆపి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఇలాంటి సంస్థలు నిర్వహించే కార్యక్రమాలు పేద ప్రజలకు సమాజంలో ఎంతగానో ఉపయోగపడటం,అభినందనీయమని వారు చేస్తున్న కృషి హర్షనీయమని అన్నారు.

# ప్యూర్ డెయిరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్‌లో ఆదివారం "ప్యూర్ డెయిరీ ఫార్మ్ ఫ్రెష్ మిల్క్" నూతన బ్రాంచ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులు అందించే లక్ష్యంతో ప్రారంభించిన ప్యూర్ డెయిరీ యాజమాన్యాన్ని అభినందించారు. వ్యాపార రంగంలో యువత ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.





ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# మోడీ రాష్ట్ర పర్యటనకు వస్తున్నందున ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమను తెరిపించాలి : సీసీఐ సాధన డిమాండ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోడీ ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను తెరిపించాలని సీసీఐ సాధన కమిటీ డిమాండ్ చేసింది . స్థానిక బస్టాండ్ ఎదుటగల జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టింది . ఈ సందర్భంగా సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్ కో కన్వీనర్ కొండా రమేష్ లు మాట్లాడుతూ మోడీ టూరిస్టులాగా రావడం పోవడం కాదు వచ్చేటప్పుడు తెలంగాణకు నిధులు కొత్త ప్రాజెక్టులు తీసుకురావాలని డిమాండ్ చేశారు . అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఏకికైక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన సిమెంట్ పరిశ్రమను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు . 2018 ఎన్నికల్లో అమిత్ షా బీజేపీ నీ గెలిపిస్తే సీసీఐ నీ తెరిపిస్తామని హామీ ఇచ్చారు . ఆదిలాబాద్ జిల్లా ప్రజలు రెండుసార్లు ఎంపీ ,ఎం.ఎల్ .ఏ.లను గెలిపించారు . కానీ ఇప్పటివరకు హామీని నిలబెట్టుకోక పోగా పైగా సీసీఐ భూములను అమ్ముకోవడానికి ప్రయత్నం చేయడం చిగ్గు చేటని ఎద్దేవ చేశారు . సీసీఐ నీ వెంటనే తెరిపించాలని లేదా నిర్వాసిత రైతులకు భూములు తిరిగి ఇచ్చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు మూసివేయడం అమ్ముకోవడం తప్పా కొత్తగా అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు . ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు దాసరి రమేష్ ,లోకరీ పోశెట్టి ,బండి దత్తాత్రి ,జగన్ సింగ్ , ఈశ్వర్ దాస్ ,పూసం సచిన్ ,మంజుల జి.సుభాష్ , రాటె శివ , రేసు సురేందర్ ,విట్టల్ , హరిఫా బేగం ,రాధా ,తదితరులు పాల్గొన్నారు .





# గంద్రత్ సుజాత జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అంబకంటి అశోక్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మాజీ బ్రాజజ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత జన్మదిన సందర్భంగా స్వీట్స్ షాల్ తో సత్కరించి, హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఓబీసీ జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ దూబే, మాజీ సర్పంచ్ రామారావు, కిష్టయ్య, నర్సింగ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఉప్పరపల్లిలో ఐకేపీ సెంటర్ ప్రారంభం

ఉప్పునుంతల.అమృత్ తెలంగాణ:ఉప్పునుంతల మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనంత రాజేందర్ రెడ్డి, సీఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, ఏపీఎం బాలచంద్రయ్య, ఐకేపీ సీసీ రాజు, వీఓఏ తొల్ల రాజు యాదవ్, డిప్యూటీ సర్పంచ్ రెనోజు శ్రీనివాసులు, వార్డు సభ్యులు భారతమ్మ, సువర్ణ, పర్వతాలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఆరుగాలాలు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ కేంద్రానికి తీసుకువచ్చిన తరువాత రైస్ మిల్లర్లు అధిక కటింగ్‌లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని, దీనివల్ల తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. రైతుల గోడును విన్న ఏపీఎం బాలచంద్రయ్య స్పందిస్తూ సమస్యపై తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు



## తిమ్మాపూర్ సింగల్ విండో ఇన్చార్జిగా ఎన్నికైన ఏనుగు చిన్న భూమన్న




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 10 తిమ్మాపూర్ సింగిల్ విండో ప్రస్తుత ఇంచార్జ్ గా ఎన్నికైన ఏనుగు చిన్న భూమన్న గారికి గోధుర్ గ్రామం తరుపున చిరు సన్మానం చేయడం జరిగింది. సర్పంచ్ బండి రాజేష్. ఉప సర్పంచ్ ఓంకారి లక్ష్మిణ్ VDC చెర్మన్ పడాల రాజన్న. వైస్ చెర్మన్ అందెల అనిల్. Vdc సభ్యులు. మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి మదం రాజేందర్, పసుల లక్ష్మణ్, కట్ట రవి తదితరులు పాల్గొన్నారు

## క్రీడా పాఠశాలకు ఎంపికైన గోపాలకృష్ణ విద్యానికేతన్ తిమ్మాపూర్ విద్యార్థి. స్టీవ్ ఆదిత్య.



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మే 10: తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండాకు చెందిన మెగావత స్టీవ్ ఆదిత్య నాయక్ ఎంపికైనట్టు క్రీడల అధికారి రవికుమార్ తెలిపారు. తిమ్మాపూర్ తండకు చెందిన స్టీవ్ ఆదిత్య నాయక్ తిమ్మాపూర్ గ్రామంలో గోపాలకృష్ణ విద్యానికేతన్ లో మూడవ తరగతి చదువుతున్నాడు పాఠశాల యాజమాన్యం,తల్లిదండ్రుల ప్రోత్సాహంతో క్రీడ పాఠశాలకు ఎంపికైన స్టీవ్ ఆదిత్యను నాయకులు,గ్రామ ప్రజలు, అభినందించారు. పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి తల్లిదండ్రులు.

## మాల సంఘం ఆధ్వర్యంలో పివి రావు జయంతి



పివి రావుకు నివాళులర్పిస్తున్న మాజీ మాల సంఘం జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న మరియు మాల సంఘం నాయకులు

మాల సంక్షేమ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు అల్లూరి భూమన్న ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పి వి రావు74 వ జయంతి కార్యక్రమాన్ని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో గల మాల సంక్షేమ సంఘ భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అల్లూరి భూమన్న మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలందరిని చైతన్యవంతం చేసి సభలు సమావేశాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసి దేశ అత్యున్నత న్యాయస్థానంలో వర్గీకరణ +ూ నీ రద్దు చేయించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాలలందరూ చైతన్యవంతులై వారి హక్కుల కోసం పోరాడినప్పుడే పివి రావు కి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుదాస్ , నిమ్మల ప్రశాంత్ , బొంకట సుభాష్, కుమ్మరి సత్యనారాయణ, మాల సంక్షేమ సంఘం తలమడుగు మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ బేరా శ్రీనివాస్,సూర్య వరప్రసాద్, మొదలగు వారు పాల్గొన్నారు.

## గండ్రత్ సుజాతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత జన్మదినం సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని ఆమె నివాసంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుజాత దంపతులను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్,ఆడేళ్లు, అలీం,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనం పట్టివేత -- ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్

03 ఆవులు, టాటా వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం
ఆవులను సురక్షితంగా గోశాలకు తరలింపు
పశువుల అక్రమ రవాణా చేసిన వారిపై చర్యలు తప్పవు
ఇచ్చోడ సిఐ సిహెచ్ రమేష్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బక్రీద్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీలలో భాగంగా నేరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద శనివారం తెల్లవారుజామున పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ నుండి నిర్మల్ వైపు వెళ్తున్న వాహనం నంబర్ ను తనిఖీ చేయగా, అందులో (03) ఆవులను అత్యంత క్రూరంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంలో ఆవుల మెడలు, కాళ్లు తాళ్లతో బిగించి, శ్వాస తీసుకోవడానికి కూడా వీలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే వాహన డ్రైవర్ మరియు పశువుల యజమానిని అదుపులోకి తీసుకుని విచారించారు.

నిందితుల వివరాలు:

1. షారుఖ్ ఖురేషి, నివాసం -- నిర్మల్.
2. మహ్మద్, నివాసం -- గుడిహత్నూర్.

విచారణలో బజార్హత్నూర్ మండలం అనంతపూర్ గ్రామంలో తక్కువ ధరకు ఆవులను కొనుగోలు చేసి, నిర్మల్లోని కబేళాకు తరలించి అధిక లాభాలు పొందాలనే ఉద్దేశంతో ఈ అక్రమ రవాణా చేస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఇచ్చోడ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు.

ఈ కేసులో పోలీసులు (03) ఆవులు, టాటా వాహనం, నిందితుడి మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న ఆవులను సురక్షితంగా బజార్హత్నూర్ లోని శ్రీరామ్ గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ సి.ఐ మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా, క్రూరమైన పద్ధతుల్లో పశువులను తరలించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా కబేళాలకు తరలించే ఉద్దేశంతో చేసే గోవుల అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. పశువుల పట్ల క్రూరంగా వ్యవహరించేవారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టౌర్నమెంటు విజేతలకు బహుమతులు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ నెరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో నిర్వహించిన వడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టౌర్నమెంటులో విజేతలుగా నిలిచిన వడూర్ రైడర్స్ మొదటి బహుమతి రూ. 20,000/- మరియు రెండవ బహుమతి బ్లాక్ బాస్టర్స్ రూ. 10,000/- లతో పాటు ట్రోఫీలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ఎండల పట్ల జాగ్రత్తలు పాటిస్తూ క్రీడలు ఆడాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని గెలిస్తే పొంగిపోవద్దు, ఓడితే కృంగిపోవద్దు అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ పండరీ, సుజీల్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు

## అదిలాబాద్ నూతన మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి నీ సన్మానించిన డీసీసీ డా నరేష్ జాదవ్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఇటీవల ఆదిలాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి , వైస్ చైర్మన్ గా నియామకమైన తన్వీర్ కి మార్కెట్ కమిటీ డైరెక్టర్లని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుడా నరేష్ జాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నియామకమైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ నూతన పాలక వర్గం మార్కెట్ కు వచ్చే రైతుల సమస్యలను పరిష్కరిస్తూ ఆదిలాబాద్ మార్కెట్ అభివృద్ధి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు.

గంజాయి సాగు చేస్తున్న ఒకరిపై కేసు, అరెస్టు,
5 గంజాయి మొక్కలు, 700 గ్రాముల
ఎండు గంజాయి స్వాధీనం.
ఇంటి పెరట్లో గంజాయి సాగు చేస్తున్న
మల్లంగి ఎస్సి గూడ గ్రామానికి చెందిన నిందితుడు.
ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు.
నార్నూర్ ఎస్సై శ్రీ సాయి.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి రహిత జిల్లాగా నిర్మించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తున్నట్లు అందులో భాగంగానే ఈరోజు విశ్వసనీయ సమాచారం మేరకు నార్నూర్ మండలం మల్లంగి ఎస్సీ గూడ గ్రామానికి చెందిన నిందితుడు చలక్కర్ జయరాం (69) o/శీ లింబరావు. తన ఇంటి పెరట్లో గంజాయి సాగు చేస్తున్నడని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా అతని ఇంట్లో మూడు ఫీట్ల కన్నా తక్కువగా ఉన్న 5 మొక్కలు, 700 గ్రాముల ఎండిన గంజాయి లభ్యమైనట్టు నార్నూర్ ఎస్సై ఎస్ శ్రీ సాయి తెలిపారు. గంజాయి సాగు చేసిన వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు యువత గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి వ్యసనం బారిన పడిన వారికి భవిష్యత్తు లేకుండా పోతుందని తెలిపారు. జిల్లాలో డి అడిక్షన్ సెంటర్స్ ద్వారా గంజాయి బారిన పడిన వారికి చికిత్స అందజేయడం జరుగుతుందని తల్లిదండ్రులు బంధువులు గంజాయి బారిన పడిన వారి వివరాలు పోలీసులకు తెలియజేసి వారిని డి అడిక్షన్ సెంటర్లకు వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి సారథంలో ఈ సంవత్సరం 50 గంజాయి కేసులు నమోదు కాగా, 15 కిలోల ఎండు గంజాయి, అదేవిధంగా ఇప్పటివరకు 638 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, 103 వ్యక్తులపై గంజాయి కేసులు నమోదు చేయడం జరిగింది అని, స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ దాదాపు బహిరంగ మార్కెట్లో 67 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. గంజాయి పండించిన రవాణా చేసిన వ్యాపారం చేసిన సేవించిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలు లేని సమాజ సృష్టికి కృషి చేయాలని తెలిపారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ ఎస్ఐ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిబంధనలు పాటించాలి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 10, 2026:జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిబంధనలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మండలహౌహౌవ్యవసాయ అధికారి లతో కలిసి సందర్శించిహౌహౌధాన్యం కొనుగోలులో నెలకొన్న సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల వద్ద గల ధాన్యంను నిబంధనల ప్రకారం పరిశీలించి కొనుగోలు చేయాలని, కొనుగోలు అనంతరం గోదాములకు, రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి లతో కలిసి మండలంలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ అంశాలపై సమీక్షించారు. అకాల వర్షాల కారణంగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని తడవకుండా రైతుల సంక్షేమం లో భాగంగా గోదాములలో నిలువ చేయడం జరుగుతుందని, లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లులు, లారీలు, హమాలీలు, కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగాహౌహౌఉన్నామని తెలిపారు. అనంతరం జైపూర్ మండలం ఇందారం, రామారావుపేట లోని సుముఖ గోదామును కార్మిక శాఖ సహాయ కమీషనర్ తో కలిసి సందర్శించి మిల్లర్, గోదాము నిర్వాహకులతో మాట్లాడి ధాన్యం దిగుమతిపై పలు సూచనలు చేశారు. జిల్లాలో 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం వచ్చిన లారీల నుండి ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఈ నెల చివరి వరకు వీలైనంత ధాన్యం కొనుగోలు చేయాలని, 80 శాతం దాన్యం కొనుగోలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారులి

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదివారం పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. యాపల్ గూడా గ్రామం రుక్మిణి గార్డెన్లో జరిగిన సర్సన్ వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు సాయి కృష్ణా రెడ్డి -- అపూర్వ రెడ్డి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కజ్జర్ల గ్రామంలోని శ్రీరామ మందిరంలో నిర్వహించిన మొట్టే వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు కళ్యాణ్ కుమార్ రుచితలను ఆశీర్వదించివారి దాంపత్య జీవితం ఆనందంగాసాగాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శాయంపేట హవేలీలో భక్తి వైభవం

గీసుగొండ అమృత్ తెలంగాణ: గీసుగొండ మండలంలోని శాయంపేట హవేలీ గ్రామంలో పురాతన శ్రీ ఆది మహాలక్ష్మి సమేత శ్రీ పాంచాల రాయస్వామి దేవాలయంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో మండల దీక్ష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం స్వాములు కలిసి ప్రత్యేక హోమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "సర్వేజనా సుఖినోభవంతు -- లోకా సమస్తా సుఖినోభవంతు" అంటూ భక్తులు ఏకనామ సంకీర్తనలు చేస్తూ దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ప్రార్థనలు చేశారు. 40 రోజుల పవిత్ర దీక్షను విజయవంతంగా పూర్తి చేసుకునేందుకు ఆంజనేయస్వామి అనుగ్రహం అందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు కొండపాక రాజగోపాలాచార్యులు, సంతోష్ చార్యులు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో యజ్ఞయాగాదులకు ఆధ్యాత్మిక, వైజ్ఞానిక మరియు పర్యావరణ పరంగా ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. యజ్ఞాల్లో ఉపయోగించే నెయ్యి, ఔషధ మూలికలు, వేదమంత్రోచ్చారణల ప్రభావంతో పరిసరాలు శుద్ధి అవుతాయని తెలిపారు. యాగ భస్మం పంట పొలాలకు మంచి ఎరువుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి



మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: ప్రతిపక్ష నాయకులపై విమర్శలుమాని నియోజకవర్గం అభివృద్ధిపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టి పెట్టాలని, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని వ్యక్తిగత విమర్శలు చేయడం చిగ్గుచేటని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, మండల అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీపీ సుదర్శన్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి హైమావతి బాల్ రెడ్డి స్వగ్రామంలో దోనూరు సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బైరంపల్లి సర్పంచ్ గోపాల్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.యాసంగిలో రైతులు పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడం చేతగాక ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం చేతగానితనానికి, అసమర్ధత పాలనకు నిదర్శనం అని విమర్శించారు. జడ్చర్ల పత్తి మార్కెట్ యార్డ్ దగ్గర మొక్క జొన్న రైతులు గత కొన్ని రోజుల నుండి పడిగాపులు కాస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని రైతులే స్వచ్ఛందంగా ధర్నా చేపట్టారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు.

విలేకరుల సమావేశంలో సర్పంచ్ ల సంఘం మాజీ మండల అధ్యక్షులు జంగారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్, మండల నాయకులు కాడయ్య,గంజి కృష్ణ,భీమ్ రాజ్,నామాని శ్రీనివాసులు,కరుణాకర్ రెడ్డి,సుకుమార్,ఆచారి, నవీన్ చారి,మావిల్ల వెంకటయ్య, బుచ్చయ్య, మంగలి నరసింహ, అనగల వెంకటయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు



ముధోల్ అమృత్ తెలంగాణ:బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు గురించి ఆదివారం పర్యటించారు. ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం, మహంకాళి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. 225 కోట్ల రూపాయల వ్యయంతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్రల నియమాల ప్రకారం, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా, అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. బాసర ఆలయ అభివృద్ధి కొరకు ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భక్తులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి తహసిల్దార్ పవన్ చంద్ర, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడులో గవర్నర్ వైఖరి దురదృష్టకరం

కొండాపూర్ :అమృత్ తెలంగాణ: తమిళనాడులో పూర్తి మెజార్టీ సాధించిన టీవీకే పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం గవర్నర్ వెంటనే ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి పేర్కొన్నారు. టీవీకే పార్టీకి 120 మంది ఎమ్మెల్యేల మద్దతుతో పాటు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం మరియు ఇతర పార్టీల మద్దతు కూడా స్పష్టంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు విషయంలో గవర్నర్ ఆలస్యం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. గతంలో మహారాష్ట్రలో పూర్తి మెజార్టీ లేకపోయినా బీజేపీకి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం కల్పించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ పూర్తి మెజార్టీతో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ గత నాలుగు ఐదు రోజులుగా నిర్ణయం తీసుకోకపోవడం రాజ్యాంగబద్ధ వ్యవస్థకు మంచిది కాదన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను, నాయకులను గౌరవించడం ప్రతి రాజ్యాంగ పదవిలో ఉన్న వారి బాధ్యత అని తెలిపారు. పూర్తి మెజార్టీ ఉన్న ప్రభుత్వాన్ని ఆలస్యం చేయడం ప్రజాస్వామ్యానికి, భారత రాజ్యాంగ స్ఫూర్తికి హానికరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్లు రాజ్యాంగ పరిమితుల్లో వ్యవహరించాలని, ప్రజల తీర్పును గౌరవించాలని ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి కోరారు

# కార్పొరేట్ లాభాపేక్షతోనే పర్యావరణ కాలుష్యం

అమీన్‌పూర్ అమృత్ తెలంగాణ:కార్పొరేట్ లాభాపేక్షతోనే పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు తెలిపారు. మేడే ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని సిఐటియు, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం బీరంగూడలోని భ్రమరాంబిక నగర్, మాస్టర్ మైండ్ స్కూల్ ఆవరణలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, ఈఎస్ఐ రామచంద్రాపురం ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు ప్రారంభించి ప్రసంగించారు. ప్రస్తుత వాతావరణ మార్పులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎండలు మండుతుండాల్సిన సమయంలో వర్షాలు కురవడం ప్రకృతి వైపరీత్యానికి నిదర్శనమన్నారు. కార్పొరేట్ కంపెనీలు కేవలం లాభాల కోసం పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయని, ఫలితంగా సామాన్య ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని విమర్శించారు. అభివృద్ధి చెందిన దేశాలు కాలుష్య నివారణకు నిధులు ఖర్చు చేయకుండా వెనకాడుతున్నాయని, దీనివల్ల మనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే దేశంలో పౌష్టికాహార లోపం కూడా ప్రజారోగ్యంపై పెను ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భ్రమరాంబిక నగర్ కాలనీ అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ.. ఒకప్పుడు ఎవరూ ప్లాట్లు కొనేందుకు ముందుకు రాని బీడు భూముల్లో, అగర్వాల్ రబ్బరు కార్మికుల కోసం ఈ కాలనీని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్



ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!



బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్నరైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థితులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్



ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.




# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com